

# అసంకల్పం

వి. రాజా రామమోహన రావు

పేదాలనుంచి గొంతు, గొంతు నుంచి గుండెలకి.... గుండెల్లోంచి మెదడుకి....తనలో ఏదో ప్రయాణం జరుగుతూన్నట్టుంది శేఖర్ కి.... సిప్ బై సిప్ డ్రింక్ తీసుకుంటున్నాడు

శేఖర్ తో పాటు యింకానలుగురున్నారు. ఇరవై ఎనిమిది నలభై మధ్య వయసు వాళ్ళు. వాతావరణం బావుంది .... చలికాలం .... కొద్ది కొద్దిగా చలితెలుస్తున్న బార్ ఎంట్రన్స్.... అందరూ మంచి హై మూడ్ లో వున్నారు.

వీళ్ళతోటే కాదు.... యింకా యిలాంటి మిత్రులతోటి యిలా కలవటం కొత్తేం కాదు.... తనలోని అస్థిమితానికి యిదేదో వుపశమనం అనీ, అవుట్ లెట్ అనీ.... యీ భ్రమ కొత్త కాదు. తనకీ బైట ప్రపంచానికి మధ్య కావాలనుకుంటున్న సామరస్యం తెలుసు.... ఒకక్షణం అంతా బావుంది అనుకున్నప్పుడు లాలూచీ.... తిరిగి మరోక్షణం పోరాటం.... తరచుగా తన లోలోపల అలజడి....

చుట్టూ వున్న నాలుగు ముఖాలు ఏళ్ళ తరబడి తెలిసున్నవే.... అవే ముఖాలు.... అవే గడ్డాలు.... అవే దవడలు.... అవే చూపులు.... అయినా రోజురోజుకీ ఆ ముఖాల్లో ప్రసన్నత తగ్గిపోతోంది....కానీ చిత్రంగా యిదివరకటి కన్నా ఎక్కువ తరచుగా నవ్వుతున్నాయి ఆ ముఖాలు.... తనూ అంతేనేమో.... రోజురోజుకీ ఎవరి గూళ్ళల్లోకి వాళ్ళు మరింతగా.... ఫేమిల్లు.... పిల్లలు, పెళ్ళాలు.... యాడాదికి సరిపడా పప్పులు, చింతపండూ ఒకేసారి కొనేస్తే

మిగిలేఆదా....జీవితంకాదనలేని ఎకనమిక్స్ .
తప్పని సరి అవసరాలు.... అంతా నీలో ల
యిల్లే వుండదు.... యింకా నీలో ఎ సి పొ ,
ఏడ్చేది, నవ్వేది స్పందించేది.... చావు అను ం
చేది.... ప్రతి క్షణం ఏదో 'తెలుసుకోవా ని
ఆరాటపడేది వుంది....దాని స్ట్రగుల్ వుంటు నే
వుంది....

"ఏం శేఖర్....ఏం మట్లాడరేం ?"

ఏం మాట్లాడాలి ? నిజానికి కలసి మా ా
డాలని, నలుగురితో పంచుకోవాలనే యి ా.
వచ్చేది....అంత వరకూ, వో పది నిమి ల
క్రితం వరకూ వాళ్ళతో పాటు చాలా మ ా
డాడు. సినిమాలు, సాహిత్యం, అల్లర్లు, ఁ టి
ప్రయోజనాలు, ముతాతత్వం....చాలా వ ది
లోని సామూహిక అయోమయం....ప్రతే చి
తమలో ఏ ఒక్కరికీ సంబంధించినవి క ).
వాళ్ళతో పాటు తమా మాట్లాడాడు. నీ
వాళ్ళల్లో ఎవరు అడిగారో గుర్తించ ు.
ఆ ప్రశ్న తర్వాత ఏం మాట్లాడాలనిపిం ం
లేదు.

ఇలాంటి సంభాషణల్లో తరచుగా ో
శూలం, ఏదో బల్లెం పోటు తగుల్తూనే వ ది.
వాటివి, వాటి బాధనీ కావాలనుకునే త ం
ఏదో వుందేమో తనలో .... యిదీ అ ం
టిదే .... "యింత మాట్లాడుతున్నావు ...
లోపలొకటి, బైటకొకటి .... అని అన్ని ష
యాల్లో, అందరి విషయాల్లో .... ద్వంద్వ ...
అని యింతగా అలజడి పడుతున్నావు .... జా
నికి నీకేం చెయ్యాలమందో నీకేనా స్పష్ట గా
తెలుస్తోందా ?"

నిజమే తెలుస్తోందా ? యిప్పటికి న్న
సార్లు ఎన్ని సంగతులు చర్చించలేదు....[ ను,
దోపిడి, పనివాళ్ళు, ముసలాళ్ళు లక్షల సం
ఖ్యలో గొడ్లకన్నా హీనంగా కష్టపడి పని సే
దౌర్భాగ్యస్థితి .... దాన్ని పట్టించుకోని రు
ణం .... రోజురోజుకి పెరుగుతున్న స్వస వు
ఆలోచనా, వీతోటి వాళ్ళమీద తగ్గుత న్న
ఆసక్తి .... కనీసం ఎవరికి వారు నిష్కపట గా
కొంతవరకేనా తమ మనోభావాలు నిజ యి
తీగా చెపుతుంటే ఏర్పడే సామరస్యం, ం లా
ఎన్ని కబుర్లు తమ చెప్పలేదు .... ప్ప,
చెయ్యాలనుకుని .... జరుగుతున్నదేమి ?
యింట్లో అదే పరిస్థితి .... తనకి అనుకూల గా
లేని దాన్ని దేన్నీ తట్టుకోలేని స్థితి .... ట
చాలా ఎక్స్ పెక్టెడ్ వాల్యూస్‌తో అదే రా
టం .... ఇవ్వాళ్ళ యిన్ని రకాలుగా ం త
వాగినా .... యింకా అసలు చెప్పాల్సింది ప్ప
లేక పోతున్న ద్వంద్వం ....

మరో అరగంట వాళ్ళతో గడిపినా, వ్య
మధ్యలో మాట్లాడినా, యిరుకు న లు
నవ్వినా .... శేఖర్ బార్ దాటే కు
మౌనంగానే వున్నాడు.

విడిపోయే ముందు మాత్రం ఆ గ్రూ ో
అందరి వయసులో పెద్ద రావుగారు అన్నా రు.
"ఆలోచనకీ, చేతకీ మధ్య వున్నంత ఖ ప్లి
కేషన్-యింకెందులోనూ లేదు శేఖర్...." అని

నిజమే లేదు....ఎందు కలా? చిన్నతనం నుంచీ పెరిగిన వాతావరణంలో, గాలిలో నిజాన్ని చెప్పగలిగే గుణంలేకా, నీ చుట్టు వున్నదంతా నీకు అనుకూలంగానే వుండాలన్న అలవాటా....? జవాబు తెలిసీ తెలియని ప్రశ్నల్లో యిదొకటి.

ం ం ం

ఆలోచన అడుగుల్లో నడుస్తున్నాడు శేఖర్ పెద్దగా ఆలిసిందేం లేకపోయినా అలసటగానే వుంది. రోడ్డు మీద జనం అంతగా లేరు. రాత్రి ఆ సమయంలో బస్సులు లేవు. ఆటోలు కనపట్టం లేదు. యింక రిక్షా ఎక్కాలి. రాత్రి పూట అలా రిక్షా ప్రయాణంఅలవాటే.

రిక్షా అనుకోగానే శేఖర్ శరీరం రిక్షా సౌఖ్యాన్ని కోరుకుంటోంది.... సౌఖ్యాన్ని గుర్తించి నంతగా, శ్రమని గుర్తించే అలవాటు లేదు....దరిద్రం...... మరో నాలుగడుగులు వేశాక రిక్షా ఎదురొచ్చింది. ఎక్కడి కెళ్ళాలో చెప్పాడు.

"మూడు రూపాయ లివ్వండి.." అన్నాడు రిక్షా అతను.

చాలా అన్యాయం....పెద్ద దూరం కాదు. నడిస్తే పావుగంట న్యాయంగా రిక్షాకి పన్నెండు పావలా దూరం....రాత్రి కాబట్టి మరో పావలా. ఏం మాట్లాడకుండా ముందుకి నడిచాడు.... నడక చాలా యిబ్బందిగా వుంది. యింకాస్త దూరం నడిచి....ఎంతోకొంత—ఏదోరిక్షా ఎక్కేయాలి. అనుకున్నాడు. ఖాళీరిక్షా వస్తుండటం చూసి ఆగాడు శేఖర్. రిక్షా దగ్గరి కొచ్చి ఆగాక చెప్పాడు ఎక్కడి కెళ్ళాలో....

"రూపాయ పావలా యిప్పించండి" అన్నాడు యీ రిక్షా అతను....

రూపాయపావలా.... యిందాకటిదాంట్లో సుఖంకన్నా తక్కువ..అనుకున్న రేట్ కి దగ్గర. ఏ బేరం లేకుండా.... హుషారుగా తలెత్తాడు శేఖర్.... వీధి లైటు తెల్లటి వెలుగు రిక్షా అతని నల్లని ముఖం మీద పడుతోంది...

ఆ ముఖం వుబ్బి.... పెదాలు లావుగా.... ముక్కు కొంత భాగం తినేసి.... వెలుగులో సైకిల్ రిక్షా హేండిల్ మీద అతని చేతికి వేళ్ళు పూర్తిగా లేవు....

"మైగాడ్.... లెప్పర్...." అనుకున్నాడు శేఖర్ వులిక్కిపడి.... కుష్టురోగులంటే అయిష్టమేకాదు.... ఓ రకం మానసిక భయం శేఖర్ కి....

"ఏంబాబూ." అన్నాడు రిక్షాఅతను శేఖర్ ఏం మాట్లాడక పోటంచూసి....

ముందు రిక్షా నుంచి వో అడుగు వెనక్కి వేశాడు శేఖర్.... అలాఅడుగు వేస్తున్నప్పుడే ఆ ఆలోచనా తట్టింది....

"రూపాయిపావలా.... చాలా ఎకువ.... నలభై పైసలిస్తా ...." అన్నాడు. అంత కన్నా తక్కువ చెప్పటానికి నోరు లేదు శేఖర్',.

నలభై పైసలకి సాధారణంగా ఎవరూ రారు.... యితనూ రాడు .... రాకూడదు .... అదే కావాలి శేఖర్ కి.

కానీ అంత తక్కువ చెప్పినందుకు రిక్షా అతను ఏదేనా అంటాడేమో అనుకున్నాడు. కానీ రిక్షా అతను ఏం అనలేదు. ఒక్క మాట కూడా అనలేదు .... కానీ అన్నీ తెలిసున్న వాడిలాగా, జీవితం అర్థమైన వాడిలాగ వో నవ్వునవ్వాడు....ముక్కు తెగిపోయినట్టున్న వాడి నవ్వు కూడా పూర్తిగా చూడకుండానే గబగబా ముందుకి నడిచాడు శేఖర్....

చేసింది పెద్ద తప్పు, దారుణం కాకపోయినా తప్పుచేసినట్టే వుంది, తనలోని సత్తువ, తనని పట్టుకున్న మత్తు ఒక్క క్షణంలో తనలోంచి జారిపోయినట్టయింది.

"ఏమిటి .... ఏం జరిగింది.... అంతవరకూ తనలోవున్న ఆలోచనలేమిటి .... వుద్దేశాలేమిటి .... యింత విరుద్ధంగా విభిన్నంగా ఎలా ప్రవర్తించాను .... ఏమిటంత భయం .... ఆ రిక్షా ఎక్కినంత మాత్రంలో ఆ రోగం తనకి వచ్చేస్తుందా .... అంత తేలిగ్గా అంటుకుంటే కుష్టురోగుల హాస్పిటల్‌లో పనిచేసే వాళ్ళ సంగతేమిటి ? అంటే ఆ రోగం గురించి సరైన పరిజ్ఞానం తనకి లేక యిలా జరిగిందా ?

యీ చలిలో, చల్లటి ఆ సైకిల్ రిక్షా.... పుళ్ళతో ఆ శిథిల శరీరానికి ఎంత బాధ... అందరిలా అతనూ అడుక్కోక యిలా చీకటి చాటున రిక్షా తొక్కే శ్రమెందుకు....నిజాయితీగా అతను పడుతున్న కష్టానికి తనిచ్చిన విలువేమిటి ? అందరూ వొప్పేసుకున్న గాడిలో తనతోటి వాళ్ళలా కాకుండా, విభిన్నంగా జీవితంతో పోటీ పడుతున్న యితని శ్రమని గుర్తించలేని దౌర్భాగ్యం తనలోనా...."

వేస్తున్న ప్రతి అడుగూ నిస్సత్తువలోకి, అయోమయంలోకి వేస్తున్నట్టుంది శేఖర్ కి.... వో శరీరాన్ని కాదు, వో మనిషిని కాదు.... వీటిని మించిన దాన్ని దేన్నో ఖూనీ చేసినంత బాధగా వుంది. ఆ ఖూనీ తనలోనే జరిగింది. ఇందాకటి అతని నవ్వు చీకట్లోంచి బల్లెంలా పొడుస్తున్నట్టుంది. గాయంలేని, రక్తంలేని బాధ....

ఆ రోగమంటే తనకి భయం యిప్పుడే కాదు చిన్నతనం నుంచీ భయం....తప్పులేదు ....కానీ తనుదేన్నో దాచుకున్నాడు. అబద్ధపు తెలివి తేటలు వుపయోగించాడు. అతని శ్రమని కించ పరిచాడు. అసంకల్పంగా జీవితపు విలువల సంధిగ్ధాన్ని పెంచాడు. యీ అవమానం ఆ శిథిల శరీరాన్నే కాదు, అతని క్షుభిత హృదయాన్ని కూడా బాధిస్తుంది.

'నాకు నీ రోగం అంటే భయం....అందుకే 'నీ రిక్షా ఎక్కటంలేదు....' అని చెప్పేసే.... చెప్పేయగలిగితే బావుండేది....దాని ప్రయోజనం మాట ఎలా వున్నా, సరైన బతుకు బతికినట్టుండేది....అనుకున్నాడు శేఖర్. ✱